క్లుప్తంగా

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్



కొల్లిపర: భారీ వర్షాలు, కృష్ణానది వరద కారణంగా నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, పిడపర్తి పాలెం, కొల్లిపర, పాతబొమ్మువానిపాలెం గ్రామాలలో పంట నష్టం వివరాలను పలువురు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. వెంట గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, రేపల్లె మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున, రేపల్లె పార్టీ ఇన్‌చార్జి ఏవూరు గణేష్, వేమూరు పార్టీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తదితరులు ఉన్నారు. వీరు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులతో కలిసి కృష్ణానది కరకట్ట దిగువన ఉన్న వాణిజ్య పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. గతంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు వరదలు వచ్చిన సమయంలో నెలలోపే పంట నష్ట పరిహారం రైతులకు అందించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే తరహాలో అన్నదాతలను ఆదుకోవాలన్నారు. తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ.. మండలంలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వైసీపీ ప్రభుత్వం అన్నివిధాలా రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. ఐదేళ్లలో దాదాపు రూ.24 కోట్లు వారికి అందించినట్లు తెలిపారు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం 70 శాతం ఈ క్రాప్ బుకింగ్ చేయకపోవటం సిగ్గుచేటన్నారు. రైతులకు తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, పార్టీ మండల అధ్యక్షులు అవుతు పోతిరెడ్డి, నాయకులు అవుతు నగేష్ రెడ్డి, వంగా సుధాకర్‌రెడ్డి, ఆరిగ చంద్రరెడ్డి, కళ్ళం వెంకటప్పారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, మంద్రు రాజు, పిల్లి గంగాధర్, దూరు తర్నబాబు, బొమ్ము శ్రీనివాసరెడ్డి, బొమ్ము వెంకటరెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, వుయ్యూరు ఉమామహేశ్వరెడ్డి, బేతాల భూషణం తదితరులు పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



తెనాలి: పర్యావరణ పరిరక్షణ కృషిలో భాగంగా బ్రాహ్మణ పరిషత్, తెనాలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ పూజల నిమిత్తం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేయనున్నట్లు పరిషత్ నిర్వాహకులు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొత్తపేటలోని పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా కార్తీకమాసంలో పేద బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోట్‌పుస్తకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు కార్యదర్శి సాయికిరణ్ చెప్పారు. కార్తికమాసంలో బ్రాహ్మణ వన సమారాధన, పేద బ్రాహ్మణ యువకులకు ఉచితంగా ఉపనయనం చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9490709864ను సంప్రదించాలని కోరారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పరిషత్ అధ్యక్షుడు కోట పార్థసారధి, ఉపాధ్యక్షులు కాజ శ్రీనివాసరావు, పులిపాక లక్ష్మణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి మన్నవ మురళీధర్, గడియారం శివకుమార్, కోశాధికారి రామరాజుగడ్డ రామచంద్రమూర్తి, సభ్యులు కొండపి శ్రీనివాసరావు, ప్రవీణ్, మౌనిక, సరళ పాల్గొన్నారు.

వరద వీడదు - బెంగ తీరదు

- ముంపులోనే పంట పొలాలు
- పల్లపు ప్రాంతాలు జలమయం
- నాలుగు రోజులుగా నిలబడ్డ నీరు
- కుళ్లిపోతున్న పంటలు
- సుమారు వెయ్యి ఎకరాలకుపైగా నష్టం
- ప్రభుత్వ సాయానికి రైతన్న ఎదురు చూపు



వల్లభాపురంలో కుళ్లిపోయిన పసుపు పంట



వల్లభాపురంలో రంగు మారి కంద పంట



కొల్లిపరలో కుళ్లిపోయిన దొండకాయ పంట



కొల్లిపరలో వరద నీటిలో చెరుకు తోట



మున్నంగిలో మొక్కదశలోనే కుళ్లిపోయిన పచ్చిమిర్చి

కొల్లిపర: ఎన్నడూ లేని విధంగా ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా నదికి వచ్చిన వరద రైతులకు శాపంగా మారింది. 14 క్యూసెక్కుల వరద నీరు అధికారులు వదలడంతో లంక రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. కొల్లిపర మండలంలో వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం, కొల్లిపర, పాతబొమ్మువానిపాలెం, హన్‌మాన్‌పాలెం, అన్నవరం, అన్నవరపు లంక, కొత్తూరు లంకకు చెందిన రైతులు కృష్ణానది కరకట్ట దిగువన అరటి, పసుపు, కంద, పూలతోటలు, కూరగాయలు వంటి వాణిజ్య పంటలు సొంత భూమి రైతులు, కౌలు రైతులు సాగు చేస్తున్నారు. కృష్ణా నదిలో మూడు రోజులుగా కరకట్ట ఆనుకుని పంటలు పూర్తిగా కనిపించకుండా వరదనీరు ప్రవహించడంతో పసుపు, అరటి కూరగాయలు, పూలువంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, చిన్న మొక్క దశలో ఉండటంతో మొక్కలు కుళ్లిపోయాయి. మూడు రోజులకు వరద తగ్గినా కరకట్ట దిగువన కోతకు గురై చాలా ప్రదేశాలు పల్లపు ప్రాంతాలుగా మారడంతో పంటల నుంచి వరద నీరు నిదానంగా పోతుండటంతో పంటలు చేతికి రావటం కష్టమని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈనీరు బయటకు పోవడానికి చాలా రోజుల సమయం పడుతుందని రైతులు వెల్లడించారు. నీటమునిగిన పంటలు చేతికి వచ్చే ఆశ లేదని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వారంతా ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



అరటి తోటల నుంచి గెలలు మార్కెట్‌కు తరలిస్తున్న కొల్లిపర రైతులు

పంట కుళ్లిపోయింది



కరకట్ట దిగువన రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నా. పచ్చిమిర్చి చిల్లకు, నాటినందుకు ఎకరానికి ఇప్పటి వరకు రూ.1.30 వేలు ఖర్చుపెట్టా. కౌలు, పెట్టుబడి మొత్తం రూ.4 లక్షలు వరకు ఖర్చు అయ్యింది. పసుపు చిన్న మొక్క దశలో ఉండటం, నాలుగు రోజులు వరద నీటిలో పంటమునిగి ఉండటం వల్ల పంట పూర్తిగా దుంప కుళ్లి పోయింది. ప్రభుత్వం ఆదుకుంటేనే జీవితం ముందుకు సాగుతుంది.

–మొవ్వ కృష్ణా, కౌలు రైతు, హనుమాన్‌పాలెం

వరద పాలైన అరటి



1.50 సెంట్లు లంక పొలంలో రెండు నెలలు క్రితం అరటి పిలకలు నాటా. సుమారు రెండు అడుగులు మొక్క పెరిగింది. కృష్ణా నది వరద ఎక్కువ రావటం, మూడు రోజుల పాటు పూర్తిగా మొక్క నీటిలో నిల్వ ఉండటం వలన మొక్క ఎదుగుదల సరిగ్గా ఉండదు. మొక్క ఉంచినా అరటి గెల దిగుబడి రాదు. వరద వలన సుమారు 2 లక్షలు పంట నష్టం జరిగింది. ప్రభుత్వం నష్టపరిహారం, రెండవ పంటకు పెట్టుబడి సాయం అందిస్తే బాగుంటుంది.

–బొమ్ము వెంకటరెడ్డి, రైతు, పాతబొమ్మువానిపాలెం.

రూ.5 లక్షలకు పైగా నష్టం



రెండు ఎకరాల్లో పసుపు, అరటి ఎకరం, మినుము ఎకరంలో పంటలు సాగు చేస్తున్నా. వరద నేపథ్యంలో ఈ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొత్తం రూ.5 లక్షలు వరకు నష్టం వాటిల్లింది, దాదాపుగా లంకలో సాగు చేస్తున్న రైతులందరిదీ ఇదే పరిస్థితి. ఈ వయసులో వరదలు కారణంగా నష్టం తట్టుకోలేం. పాలకులు పరిహారం ఎక్కువ ఇచ్చి ఆదుకోవాలి.

–ముప్పవరపు రాఘవరెడ్డి, పాతబొమ్మువానిపాలెం

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

డీఎస్పీ జనార్ధనరావు



తెనాలిరూరల్: వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు జరుపుకోవాలని డీఎస్పీ బి. జనార్ధనరావు అన్నారు. పోలీసుల శాఖ ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో గురువారం రాత్రి శివాలయం సెంటరులో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకొని అధికారులు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/మంటపాల వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకుంటూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించాలని, భద్రత కోసం రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా డీజేలు, లౌడ్ స్పీకర్లను వినియోగించవద్దన్నారు. రోడ్డుపైన వినాయక పందిళ్ళు/ విగ్రహం పెట్టకూడదని, బ్యానర్లు, ఫ్లెక్సీలు ప్రజల రాకపోకలకు/ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా ఉంచకూడదని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని డీఎస్పీ సూచించారు. ఆయన వెంట రూరల్ సీఐ బెల్లం శ్రీనివాసరావు, ఎస్ఐ సీహెచ్ ప్రతాప్‌కుమార్ ఉన్నారు.

జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం



లూథరన్ పాఠశాలలో సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు



విశ్రాంత తెలుగు ఉపాధ్యాయురాలు ఇందిరాదేవిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



సత్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

గురుపూజోత్సవంలో డాక్టర్ చందు సాంబశివరావు

తెనాలి: జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనని ఇస్రో మాజీ శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు అన్నారు. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కవిరాజ పార్కులోని వీజీకే భవన్‌లో ఏర్పాటైన గురుపూజోత్సవ సభకు పాటిబండ్ల శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు నల్లూరి వెంకటేశ్వరరావు, మున్నంగి జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు పుట్టా అప్పారావు, 95 తాళ్లూరు హెచ్‌ఎం అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎస్ఈఆర్‌టీ ప్రొఫెసర్ వంగివరపు శారదాదేవి, హెచ్‌ఎం కుర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శాఖమూరి రాజ్యలక్ష్మి, బొర్రా వెంకట సుబ్బారావు, బెల్లంకొండ వెంకట్, అన్నపురెడ్డి నాగమణి, అధ్యాపకురాలు కె.రోజ్‌మేరిలను ఉపాధ్యాయ పురస్కారాలతో సత్కరించారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లిముంత కృష్ణ, చందు సుబ్బారావు పర్యవేక్షించారు. మైత్రీ హాస్పటల్ ఎండీ డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, ప్రియదర్శిని కాలేజీ ప్రిన్సిపాల్ చింతల శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు కనపర్తి బెన్‌హర్ మాట్లాడారు. తొలుత కవి సమ్మేళనం నిర్వహించారు.

లూథరన్ పాఠశాలలో..

పట్టణ నాజరుపేటలోని లూథరన్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తరగతి గది రూప శిల్పి, ఉత్తమ భారత పౌరుల సృష్టికర్తలు ఉపాధ్యాయులేనని చెప్పారు. తన మాతృమూర్తి ఆళ్ల కమలమ్మ స్మారకార్థం పాఠశాలలోని ఉపాధ్యాయులు ఎంవీ రఘునాధరావు, ముక్కామల నాగలక్ష్మి, జంధ్యాల శశికళను సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

విద్యార్థుల తలరాతలను మార్చేది ఉపాధ్యాయులే

తెనాలిఅర్బన్: తరగతి గదుల్లో విద్యార్థుల తలరాతలను మార్చేది ఉపాధ్యాయులేనని సిద్ధార్థ పీజీ కళాశాల అధ్యాపకులు టిఎస్.రవికిరణ్, గుడివాడలోని ఏఎస్ఆర్ కళాశాల విశ్రాంత వైఎస్ ప్రిన్సిపల్ పావులూరి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల, ఎన్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువరానిదన్నారు. తరగతి గదులలో చెప్పే బోధనను విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్ అమరనేని సుధాకర్, సుగుణ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ టి.కళ్యాణ్‌కుమార్, కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.రవీంద్రనాథ్, డాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

■ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నందులపేటలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు విడియాల ఇందిరాదేవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తన్నీరు శివశంకర్, చుక్కా భానుప్రసాద్, కాసరనేని శ్రీనివాసరావు, శివ భాస్కర్, శ్రీను, షరీఫ్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

■ జెఎంజె కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ కొల్లేటి సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శారద, అధ్యాపకులు డాక్టర్ అమూల్‌మేరి, డాక్టర్ టి.హేమలత, కె.నిర్మల, అరుణ సుజాత, తదితరులు పాల్గొన్నారు.



రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేఎంజే కళాశాల అధ్యాపకులు, సిబ్బంది



హెచ్‌ఎం స్వర్ణలత, సుజాతలను సన్మానిస్తున్న సుబ్రమణ్యం, రాంప్రసాద్

■ లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో ఐతానగర్‌లోని డాగ్లస్ మెమోరియల్ రెసిడెన్షియల్ మెమోరియల్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు చావాలి స్వర్ణలత, ఉపాధ్యాయులు ఎ.సుజాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తి సుబ్రమణ్యం, కార్యదర్శి సాతులూరి రాంప్రసాద్, సభ్యులు జవ్వాజి శ్రీనివాసరావు, డాక్టర్ కొత్తపల్లి రాజ్‌కుమార్, పాదర్తి వెంకటేశ్వరరావు, నంబూరు శ్రీకుమార్, అయినాల మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి రూ.25 లక్షల విరాళం

తెనాలి: క్యాపిటల్ హాస్పటల్స్ యాజమాన్యం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల విరాళం అందజేసింది. క్యాపిటల్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మన్నె హరీష్, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వీఎస్ఆర్ భూపాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి రూ.25 లక్షల చెక్కును అందజేశారు. యాజమాన్యం, సిబ్బంది, వైద్యుల దాతృత్వాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రకృతి విపత్తు సమయంలో ప్రభుత్వానికి అండగా నిలవటం, సహకరించటం తమ నైతిక బాధ్యతగా డాక్టర్ మన్నె హరీష్ పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం నుంచి ఐఎంఏ, విజయవాడకు అనుబంధంగా క్యాపిటల్ హాస్పటల్స్ తరపున ఉచిత వైద్యశిబిరాలను నిర్వహణకు నిర్ణయించినట్లు తెలియజేశారు.

కొల్లిపర: లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటు వరదకు గురైన పేదలకు నిత్యావసరాలు అందించడం సంతోషంగా ఉందని మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెదేపా నాయకులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, తెదేపా నాయకులు సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయార్థం కొల్లిపర మండలం అన్నవరపులంక గ్రామస్తులకు 350 కుటుంబాలకు మూడు రోజులు ఉపయోగపడే నిత్యావసర సరుకులు, కూరగాయలు, బిస్కెట్స్, 50 బస్తాలు వాటర్ ప్యాకెట్స్ ఆ గ్రామ పెద్దలకు చర్చి ఆవరణలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ తుపాన్ కారణంగా లోతట్టు ప్రాంత వాసులు ఎంతో నష్టపోయారని, వారికి మా వంతు సహాయార్థం నిత్యావసరాలు అందజేశామన్నారు. దాతలు ముందుకొచ్చి ముంపు ప్రాంతాలను ఆదుకోవాలని, ముఖ్యంగా సహాయం చేసే దాతలు భోజనాలను ప్యాకెట్స్ రూపంలో కాకుండా నిత్యావసరాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రవీంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండమూడి బోస్ బాబు మాదిగ, మాస్ రాష్ట్ర నాయకులు కూచిపూడి మోహన్ మాదిగ,లింగాల రమేష్,కొక్కిలిగడ్డ సునీల్,ఉన్నం సన్నీ, ఉన్నం భూషణం, పేరకలపూడి రంజిత్ పాల్గొన్నారు.



చంద్రబాబుకు రూ.25 లక్షల చెక్కును అందజేసిన డాక్టర్ హరీష్, డాక్టర్ భూపాల్



ఆహారం, మంచినీటిని అందజేస్తున్న విద్యార్థులు

తెనాలి: కృష్ణానది వరద ముంపు బాధితులకు స్థానిక ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజీ ఆహారం, మంచినీరు అందజేశారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం జువ్వలపాలెం, కొత్తగూడెంలో కనీసం తాగేందుకు మంచినీరు లేక, ఆహారం అందుబాటులో లేని బాధితులకు గురువారం ఆహార పొట్లాలను, మంచినీటి సీసాలను అందజేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ 1, 2 విభాగాల ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జ్యోతిబసు, కె.కళ్యాణ చక్రవర్తి, ఐపీఏ-ఎస్ఎఫ్ మెంటర్స్ జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి, రెడ్‌క్రాస్ మెంటర్ టి.లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

● ఇలా చేశావేమి 'భద్రా'!



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో చుండూరు-మోదుకూరు గ్రామాల మధ్య రహదారిని తుంగభద్ర డ్రెయిన్ చిన్నాభిన్నం చేసింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనికి తోడు రహదారి మధ్యలో గండి పడింది. రోడ్డుకు కుడివైపున తుంగభద్ర డ్రెయిన్..ఎడమ వైపు నీటితో నిండి పంటచేలు రోడ్డుకు సమాంతరంగా ఉండటాన్ని ఫొటోలో చూడొచ్చు. –తెనాలి

కొలకలూరు దళితవాడలో వైద్య శిబిరం

తెనాలి: రూరల్ మండలం కొలకలూరు గ్రామ దళితవాడలోని బైబిల్ మిషన్ చర్చి ఆవరణలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను అందజేశారు. పీహెచ్‌ఎన్ లక్ష్మీప్రసన్న, సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, భాగ్యలక్ష్మి, శోభారాణి, ఏఎన్ఎం గజలక్ష్మి, ఆర్.జ్యోతి, శ్రీనివాసరావు, ఆశ వర్కర్లు పి.దేవి, కె.కవిత, వి.రాజకుమారి, టి.అరుణ, జి.విజయలక్ష్మి, ఎం.విజయకుమారి పాల్గొన్నారు.